
ప్రచురణ తేదీ : 04-07-2019 రచయిత పేజీని సమర్పించినవారు:_____

# కట్టా శ్రీనివాసరావు



## గుండె చప్పుళ్ళ మట్టివేళ్ళు

తన అనుభవాలు, తనవారి అనుభవాలు, విన్నవి, కన్నవి అన్నీ కవికాలపు విషయాలే. నిశ్శబ్దంలోనో, స్తబ్ధతలోనూ మునిగిపోతే కవికాలేడు. కవికావడానికి హృదయాంతర లోకాల్లో ఒకఅలజడి కావాలి. ఆలోచనా పరిధి విస్తరించాలి, అక్షరాల కూర్పు తెలిసి వుండాలి అవన్నీ నిండుగా ఉన్నప్పుడు తాను చెప్పదలుచుకున్నదేమిటో అర్థమౌతుంది. అలా కానప్పుడు కవి రాసిన దాంట్లో ఏముందో తెలియక, అర్థం కాక ఆ యొక్క కవిత వ్యర్థంగా మిగిలిపోతుంది. అయితే కొందరు తమ ఆనందం కోసం ఏవేవో రాసుకుంటారు. అది కేవలం వారికి మాత్రమే ఆనందాన్నిస్తుంది. దానివల్ల ఎవరూ ఏ రసానందాన్ని పొందలేరు. కానీ ఇక్కడ కట్టా శ్రీనివాస్ అందించిన మట్టివేళ్ళలో కొన్ని కవితలు మనకు సంబంధించినవేననిపిస్తుంది, కొన్ని సమాజపు రుగ్మతల్ని ఎత్తిచూపిస్తాయి. ఇలా ఈ కవితా సంపుటిలోని కవితలన్నింటిలోను అనుకున్నా దాన్ని కచ్చితంగా చెప్పగలిగాడు కట్టా శ్రీనివాస్ నేనెలా మారాలి? అనే కవితలో సరదాగా సిన్మాకెళదామంటావు/ పాడుపర్సు ముక్కును పైకిలేపి/ నాలుక కనపడేలా వెవ్వెవ్వే అంటే/ ఉక్రోషంతో/ ఉదయం నువ్వొండిన కూరలో/ ఉల్లిపాయందుకు వేసావని/ కొత్తగా కొన్నగాజు కూజా/ పగులగొట్టి పార్కులోకెళ్తా/ సిగరెట్లతో ఇది లేమిలో ఉన్నప్పుడు ఏమీ చేయలేక భార్యపై అసహనం ప్రదర్శించడాన్ని చూపిస్తాడు. ఇందులోనే మరో చోట తలుపుతీస్తూ కళ్లంతో నన్ను/ ఈసడిస్తావని నేసిద్ధమయితే/ తప్పుచేసినతనంతో/ నేలను చూసే కంట్లో నీళ్ళతో నీవు/ పాత రిజర్వాయరులా బళ్ళున/ పగిలే గుండెనుంచి/ నీకాళ్ళైనా తనివితీరా/ కడగాలనుకుంటా. అంటాడు ఇందులో చేసిన తప్పుకు పశ్చాత్తాపం కనిపిస్తుంది. ఇటువంటివి మధ్యతరగతి కుటుంబాల్లో సహజం. దాన్ని చెప్పడంలో కట్టా శ్రీనివాస్‌కి మధ్యతరగతి జీవుల జీవనం సంపూర్ణంగా తెలుసని మనకు తెలుస్తుంది. అలాగే నవ్వే నక్షత్రాలు అనే కవితా ఖండికలో ఋతువులు తప్పిపోయాయి/ కాంక్రీటు అరణ్యంలో/ లోహవిహంగాల పరుగులకు భయపడి /ఎరువుల తిండి వికటించి/ నకిలీ వైద్యంతో నలిగిపోయి/ దిక్కుతోచక వెబ్సైట్ల బెట్ల కి గుర్రైనట్లున్నాయి. అని ఆవేదన వ్యక్తం చేస్తాడు. ఈ కవితా సంపుటిలో 67 కవితలున్నాయి అవి వేటికవే ప్రత్యేకత కల్గి చదివించే విధంగా వున్నాయి. మొదటి ప్రయత్నంలోనే కట్టా శ్రీనివాస్ ఒక మంచి పుస్తకంతో ముందుకు రావడం అభినందనీయం.

**పేజీలు: 105 వెల 80 రూపాయలు, ప్రతులు అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో**